# పత్ర పుష్పము

నిమిత్త టీచర్లు మరియు బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతిపత్రము (9-10-16)

సర్వుల జ్యోతిని వెలిగించే పరంజ్యోతి, పరమప్రియులు, దీపరాజు అయిన శివబాబాకు అతి ప్రియమైనవారు, బాప్‌దాదా కంటి వెలుగైన నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలో జగత్తుకు ప్రకాశమును తీసుకువచ్చే సర్వ బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులకు ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతితోపాటు నవరాత్రి, విజయదశమి మరియు దీపావళి మొదలుగు విభిన్న స్మృతిచిహ్న పండుగలకు అనేక శుభ కామనలతోపాటు అందరికీ చాలా చాలా అభినందనలు, అభినందనలు.

చూడండి, డ్రామాలో ఎలాంటెలాంటి సుందరమైన సంగమ స్మృతిచిహ్న ఉత్సవాలు అన్నింటినీ చాలా ఉల్లాస-ఉత్సాహాలతో జరుపుకుంటారు, సంతోషాలలో నాట్యము చేస్తారు. బాప్‌దాదా అయితే పిల్లలైన మనందరికీ సదా ఉత్సాహములో ఉండే మరియు అందరిలో ఉత్సాహమును పెంచే ప్రేరణను ఇస్తారు. అతి మధురమైన ప్రియమైన బాబా పిల్లలకు ఎంతో మధురాతి మధురమైన రమణీక విషయాలను వినిపించి తన సమానంగా ఎగిరే పక్షిగా తయారుచేస్తున్నారు. బాబా ఇలా అంటారు, పిల్లలూ - ఇప్పుడు ఏ కొమ్మనూ పట్టుకుని కూర్చోకూడదు. దేహము, దేహ సంబంధాలు, సంస్కార-స్వభావాలు, వ్యక్తులు, వస్తువులకు ఆకర్షితులైపోవటము, లొంగిపోవటము, ప్రభావమనే కొమ్మను వదిలి బాప్‌దాదా వ్రేలిపై, భుజముపై నాట్యము చేసే పక్షిగా అవ్వండి. మరి చెప్పండి, స్నేహీలైన సోదరీ సోదరులందరూ సమయ ప్రమాణంగా అలా ఎగిరే పక్షులే కదా!

ఇప్పుడు బ్రాహ్మణులైన మనందరి సంగఠిత యోగబలము మరియు పవిత్రతా బలమే జయజయకారాల నినాదాన్ని ప్రసిద్ధము చేస్తుంది. పంచ వికారాలను జయించే మీరు ప్రతి ఒక్కరూ ఉదాహరణమూర్తులని నేను భావిస్తాను. చాలా పరివారాలు ఎలా ఉన్నాయంటే వీరికి లౌకిక సంబంధము ఉంది అన్నది తెలియను కూడా తెలియదు, అందరూ అతీతులు-ప్రియమైనవారుగా అయ్యి తమ పాత్రను చాలా మంచిగా పోషిస్తున్నారు. బాబా పిల్లలు తమను తాము ఇంతటి అర్హులుగా తయారుచేసుకుంటున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. కొంతమంది పురుషార్థము ఎంత మంచిగా ఉందంటే వారిని చూసి అందరిలో ఉత్సాహము కలుగుతుంది. ఇప్పుడైతే సమయాన్ని వెచ్చించి ఎటువంటి గుప్త ప్రాక్టీస్ చెయ్యాలంటే, మేము డబల్ లైట్‌లము మరియు బాబా మైట్ ఆకర్షిస్తూ ఉంది. లైట్‌గా ఉండటం ద్వారా మైట్ దానికదే వస్తుంది మరియు మైట్ లైట్‌గా తయారుచేస్తుంది. కనుక ఇటువంటి లైట్-మైట్ సంపన్నులుగా ఉండటము కూడా భాగ్యము. ఇప్పుడు భారీగా అయ్యే అవసరమేమీ లేదు, ఏ విషయాన్నీ ఆలోచించే అవసరము లేదు. రైట్ ఏంటి, రాంగ్ ఏంటి అన్నవాటిని తెలుసుకునే మంచి బుద్ధిని బాబా ఇచ్చారు. ప్రతి ఆత్మ పాత్ర మంచిది, అందరూ ఒక్కలా ఉండరు, కానీ మా దృష్టిలో అందరూ మంచివారు. సత్యత ఉంటే సంతోషములో నాట్యము చేస్తారు కనుకనే సత్యమున్న చోట మనస్సు ఆనందముతో నాట్యము చేస్తుంది అని అంటారు. సత్యమైన హృదయము ద్వారా సాహెబ్(బాబా)ను సంతోషపరచగలము. ఈజీ(సహజ) రాజయోగము. కర్మ చాలా శక్తివంతమైనది అని అంటారు కానీ సర్వ శక్తివంతుడైన పరమాత్మ నా సహచరుడు, కనుక ఎటువంటి కర్మను చెయ్యండంటే చేయించేవారు కూడా సంతోషపడాలి, ప్రసన్నులైపోవాలి. ఎవరి మనసైతే సత్యంగా ఉంటుందో, బుద్ధిలో ఎటువంటి టెన్షన్ ఉండదో, అటెన్షన్‌లో ఉంటారో, వారు భాగ్యశాలురు. సంతోషము వంటి మందు లేదు, చింతలాంటి చితి లేదు. కనుక ఎప్పుడూ చింత పడకూడదు ఎందుకంటే ఇప్పటి ఈ సమయము మంచి కర్మలను చేసే సమయము. ఇందులో తికమకపడే లేక ఏదైనా అడిగే అలవాటు ఉండకూడదు, లేకపోతే చింతిస్తారు. తనువుకు ఏ అనారోగ్యము ఉన్నాగానీ మనస్సు మంచిగా ఉన్నట్లయితే తనువు కూడా మంచిగా అయిపోతుంది. ఇందుకు సహనశక్తి, ఎదుర్కొనే శక్తి, ఇముడ్చుకునే శక్తి - ఈ మూడు శక్తులూ చాలా చాలా పనిచేస్తాయి. ఇప్పుడు ఏ విషయము యొక్క విస్తారములోకి వెళ్ళకూడదు, సారము - నేను ఎవరిని, నావారు ఎవరు.....ఈ నషాలో ఉండాలి. మనస్సు సంతోషంగా, బుద్ధి చల్లగా, స్వభావము సరళంగా ఉండాలి. ఈ విధంగా అందరి జీవనయాత్ర సఫలంగా ఉండాలి, నేను ఏ కర్మను చేస్తానో నన్ను చూసి ఇతరులు చేస్తారు అని ధ్యానము ఉండాలి. కనుక నాపై భారము వచ్చే ఎటువంటి కర్మా ఉండకూడదు. కనుక చాలా సంభాళించుకోవాలి. లైట్‌గా ఉండాలి, ప్రతీదీ రైట్‌గా చెయ్యాలి. చెప్పండి, ఇటువంటి అటెన్షన్ ఉంది కదా. ఇకపోతే, ఇప్పుడైతే బాబా సీజన్ రోజులు దగ్గరకు వస్తున్నాయి.

మీరందరూ మధువనముకు వస్తూ, రిఫ్రెష్ అవుతూ ఉంటారు.

అచ్ఛా, అందరికీ చాలా చాలా ప్రియస్మృతులు

ఈశ్వరీయ సేవలో

జానకి దాది

## అవ్యక్త ప్రేరణలు

## "ఇప్పుడు అనంతమైన వైరాగ్య వృత్తిని ఇమర్జ్ చేసుకోండి"

1. సమయము అనుసారంగా ఇప్పుడు నలువైపులా వైరాగ్య వృత్తి యొక్క ఆవశ్యకత ఉంది. వైరాగ్య వృత్తి కేవలము తిని-తాగే-ధరించేవాటిలోనే కాదు, సాధనాలలోనే కాదు కానీ టోటల్‌గా మానసిక వృత్తి, దృష్టి మరియు కృతిలో అనంతమైన వైరాగ్య వృత్తి ఉండాలి, దీని ద్వారా దేహభానము నుండి ఉపరామముగా ఉండే కోరిక వ్యాపించాలి. కనుక దేహమునకు చెందిన విషయాల నుండి, దేహ భావన మరియు భావము నుండి వైరాగ్య వృత్తిని ఇమర్జ్ చేసుకోండి, అప్పుడే శ్రేష్ఠ ఉన్నతి జరుగుతుంది మరియు ప్రత్యక్షతా శబ్దము వ్యాపిస్తుంది.
2.. ఎప్పుడైతే స్వయమును అనంతమైన సేవలో బిజీగా ఉంచుకుంటారో, అప్పుడే అనంతమైన వైరాగ్యము వస్తుంది. ఇందుకొరకు మాస్టర్ జ్ఞాన సూర్యులుగా అయ్యి సకాష్‌ను ఇచ్చే సేవ చేస్తూ ఉండండి. సకాష్‌ను ఇచ్చే ఈ సేవనే నిరంతరం చెయ్యగలరు, ఇందుకు ఆరోగ్యమునకు చెందిన విషయము, సమయము యొక్క విషయము ఉండదు. కనుక రాత్రింబవళ్ళు ఈ సేవలో మునిగిపోండి. అనంతములోకి వెళ్ళటం ద్వారా హద్దు విషయాలు వాటికవే తొలగిపోతాయి. అనంతమైన సకాష్ ద్వారా పరివర్తన అవ్వటము తీవ్ర సేవ యొక్క రిజల్టు.
3. ఇప్పుడు సమయ ప్రమాణంగా అందరికీ అనంతమైన వైరాగ్య వృత్తిలోకి వెళ్ళేదే ఉంటుంది. కానీ సమయము మీ శిక్షకులుగా అవ్వకూడదు, అలా అయినట్లయితే మార్కులు తక్కువైపోతాయి. చాలా మంది ఇలా అంటుంటారు – సమయము అన్నీ నేర్పిస్తుంది, సమయము మార్చేస్తుంది. సమయము అనుసారంగా అయితే మొత్తము విశ్వములోని ఆత్మలు మారుతారు కానీ మీరు సమయము కొరకు ఎదురుచూడకండి. సమయాన్ని శిక్షకునిగా చేసుకోకండి.
4. బ్రహ్మాబాబా సమయాన్ని శిక్షకునిగా చేసుకోలేదు, అనంతమైన వైరాగ్యము మొదలగువాటితో చివరివరకు ఉన్నారు. తనువు-మనసు-ధనము, వేటిలోనూ ఏ కాస్తకూడా ఆకర్షణ లేదు. తనువు గురించైతే ఎల్లప్పుడూ ఇదే మాట నేచురల్‌గా ఉండేది – ఇది బాబా రథము. తనువుపై కూడా అనంతమైన వైరాగ్యము ఉండేది. మనసైతే మన్మనాభవగానే ఉండేది. ధనాన్ని కూడా పెట్టారు, కానీ నా ధనాన్ని ఉపయోగిస్తున్నాను అన్న సంకల్పము ఎప్పుడూ రాలేదు. పర్సనల్‌గా ఎప్పుడూ కూడా వారికోసం ఒక్క రూపాయి విలువంత వస్తువును కూడా ఉపయోగించలేదు. కనుక అలా ఫాలో ఫాదర్ చెయ్యండి.
5. బ్రహ్మాబాబా తన సర్వస్వమునూ విల్ చేసారు, మరిక ఎప్పుడూ అందులో మేరాపన్ (నేను, నాది) అనేదానిని పెట్టుకోలేదు. సమయము, శ్వాసలు కూడా వారి కోసం కాదు, వాటి నుండి కూడా అనంతమైన వైరాగిగా ఉన్నారు. ప్రకృతి దాసిగా ఉన్నా కూడా వారి కోసం అదనంగా ఎటువంటి సాధనాలనీ ఉపయోగించలేదు. ఎల్లప్పుడూ సాధారణ జీవితాన్ని గడిపారు. ఏ స్పెషల్ వస్తువునూ వారి పనిలో ఉపయోగించలేదు. సదా ఉపరామముగా ఉన్నారు. అనంతమైన వైరాగ్య వృత్తి ప్రత్యక్ష జీవితములో ఉన్నది. అలా ఫాలో ఫాదర్ చెయ్యండి.
6. సాకారములో ప్రాప్తి సాధనాలు అన్నీ ఉన్నాగానీ, పిల్లలందరి బాధ్యత ఉన్నాగానీ, పరిస్థితులు, సమస్యలు వస్తున్నా పాస్ విత్ ఆనర్ సర్టిఫికేట్‌ను తీసుకున్నారు. ఇందుకు విశేష ఆధారము – అనంతమైన వైరాగ్య వృత్తి ఉన్నది. ఇప్పుడు బంగారు సంకెళ్ళు అనే సూక్ష్మ ఆకర్షణలు చాలా ఉన్నాయి, ఇవి అనంతమైన వైరాగిగా అవ్వనివ్వవు. చాలా మంది ఇలా భావిస్తారు – ఇదైతే జరుగుతూనే ఉంటుంది, ఇదైతే నడుస్తూనే ఉంటుంది. చాలా మంది ముక్తులుగా అవ్వాలనుకుంటారు కానీ కోరుకోవటము మరియు చెయ్యటము – రెండింటి బ్యాలెన్స్ ఉండదు. చెయ్యాల్సిందే – ఈ వైరాగ్య వృత్తిని ఇప్పుడు ఇమర్జ్ చేసుకోండి.
7. సమయ వేగము తీవ్రంగా ఉంది, పురుషార్థ వేగము తక్కువగా ఉంది. పై-పైన పురుషార్థమైతే ఉంది కానీ సూక్ష్మ

ఆకర్షణలలో బంధించబడిపోతారు. కనుక వాటిని చెక్ చేసుకోండి మరియు ముక్తులైపోండి. ఒకవేళ దేనిలోనైనా సూక్ష్మంగా ఆకర్షణ ఉన్నా కూడా అది ఎగరనివ్వదు. కనుక ఇప్పుడు సమయ ప్రమాణంగా ఆకర్షణాముక్తులై అనంతమైన వైరాగులుగా అవ్వండి. మనస్సు ద్వారా వైరాగ్యము ఉండాలి.

8. ఇప్పుడు సమయ ప్రమాణంగా సంపూర్ణతా దర్పణములో సూక్ష్మ ఆకర్షణలను పరిశీలించుకోండి మరియు అన్నింటినీ తీరంలో వదిలేసి ముక్తులైపోండి. నా తరువాత ఏమవుతుంది అన్నదానిని గురించి ఆలోచించకండి. నా తరువాత ఏమవుతుంది అన్నదానిని బ్రహ్మాబాబా ఎప్పుడూ చూడలేదు. అన్నీ ఇంకా మంచిగానే జరుగుతున్నాయి, మంచి జరిగేదే ఉంది. క్షణములో ఆకర్షణాముక్తమైన ఆత్మ ఎగిరిపోయింది. ఏ ఆకర్షణా లాగలేదు. కనుక ఆకర్షణ లేనటువంటివారి గ్రూపును తయారుచెయ్యండి.

9. ఈ డ్యూటీ నాది, నేను తప్ప దీనిని మరెవ్వరూ చెయ్యలేరు – ఇటువంటి ఆలోచన రాకూడదు, దీని నుండి కూడా వైరాగ్యము. వర్తమాన వాయుమండలము అనుసారంగా మనస్సులో, బుద్ధిలో ఇప్పుడు వైరాగ్య వృత్తిని ఇమర్జ్ చేసుకోండి.

10. బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ స్థూల సాధనాలన్నింటినీ ఇచ్చారు, అనంతమైన వైరాగ్య వృత్తిలో ఉంటూ వారికి అవసరమైన సాధనాలు ఏవైతే కావాలో అవి అందరివద్ద ఉన్నాయి. కానీ సాధనాలను ప్రయోగించటం మరియు ప్రయోగం చేయించటం అనేది ఎక్కువగా ఉంది, సాధన తక్కువగా ఉంది అన్నదానిని బాప్‌దాదా చూసారు. సాధనాల ప్రయోగ అనుభవమునైతే చాలా చేసారు, ఇప్పుడు సాధనను పెంచండి, అప్పుడే అనంతమైన వైరాగ్య వృత్తి వస్తుంది.

11. ప్రపంచములో నలుమూలలా ఇప్పుడు కోరికలు పెరుగుతూ ఉన్నాయి, కోరికలకు వశమైన ఆత్మలు అలజడిలో ఉన్నాయి కనుక పిల్లలైన మీరు మీ అనంతమైన వైరాగ్య వృత్తి ద్వారా ఆ ఆత్మలలో కూడా వైరాగ్య వృత్తిని వ్యాపింపచెయ్యండి. మీ వైరాగ్య వృత్తి వాయుమండలము లేకుండా ఆత్మలు సుఖంగా, శాంతిగా అవ్వలేరు, అలజడి నుండి విడుదలవ్వలేరు.

12. వీరు సాధనాలకు వశమైనవారు కారు, సాధనలో ఉండేవారు అని ఇప్పుడు ప్రతి ఒక్కరికీ అనుభవమవ్వాలి. అవసరమైన సాధనాలను ఉపయోగించండి కానీ ఎంతవీలైతే అంతగా మనస్సు యొక్క వైరాగ్య వృత్తి ఉండాలి, సాధనాలకు వశీభూతులై ఉండకూడదు. ఇప్పుడు సాధనతో కూడిన వాయుమండలమును నలువైపులా తయారుచెయ్యండి. సమయము అనుసారంగా ఇప్పుడు సత్యమైన తపస్య లేక సాధనయే – అనంతమైన వైరాగ్యము.

13. ఇప్పుడు అనంతమైన వైరాగ్యము గురించి స్వయములో కూడా చర్చించుకోండి మరియు పరస్పరములో కూడా చర్చించి ప్రాక్టికల్‌లో ఈ సాధనా బీజమును ప్రత్యక్షము చెయ్యండి. వర్తమాన సమయ ప్రమాణంగా ఇప్పుడు మీ సేవ మరియు సేవా స్థానాల దినచర్యను అనంతమైన వైరాగ్య వృత్తిదిగా తయారుచెయ్యండి, ఇందులో నిర్లక్ష్యము మరియు సోమరితనములను కలపకండి.

14. బ్రహ్మాబాబా సమయమును శిక్షకునిగా చేసుకోలేదు, అనంతమైన వైరాగ్యము మొదలగువాటితో చివరివరకు ఉన్నారు. ఒకటే తపన ఉన్నది – సేవ, సేవ మరియు సేవ..... మిగిలిన అన్ని విషయాల నుండి ఉపరామముగా ఉన్నారు. కనుక పిల్లలైన మీరు కూడా ఇప్పుడు సమయప్రమాణంగా అనంతమైన వైరాగ్య వృత్తిని ఇమర్జ్ చేసుకోండి, అప్పుడే సకాష్‌ను ఇచ్చే సేవను చెయ్యగలరు.

15. సాకారములో సర్వ ప్రాప్తి సాధనాలు ఉన్నా కూడా, పిల్లలందరి బాధ్యత ఉన్నా కూడా, పరిస్థితులు, సమస్యలు వస్తున్నా అనంతమైన వైరాగ్య వృత్తి ద్వారా పాస్ విత్ ఆనర్ సర్టిఫికేట్‌ను తీసుకున్నారు. అలా సూక్ష్మమైన బంగారు సంకెళ్ళ ఆకర్షణ నుండి కూడా ముక్తులుగా అవ్వండి.